# నమస్తే తెలంగాణ

ముల్కనూరు ప్రజా గ్రంథాలయం వారి

# ముల్కనూరు సాహితీ పీఠం

[ముల్కనూరు, భీమదేవరపల్లి (మం), హనుమకొండ జిల్లా]

**సంయుక్త నిర్వహణలో**

## పోటీ ప్రధాన ఉద్దేశం

సంస్కృతి, చరిత్ర,
సమకాలీన జీవన వైవిధ్యాల,
వైరుధ్యాల నేపథ్యంలో
కథ ఉండాలి.
నవ్యతకు, సృజనాత్మకతకు
పెద్దపీట వేసే కథలకు మాత్రమే
ఆహ్వానం పలుకుతున్నాం.




పోటీకి వచ్చిన కథలలో ఉత్తమమైన కథలను ఎంపిక చేస్తాం.

**బహుమతుల వివరాలు**

బహుమతి పొందిన కథలు నమస్తే తెలంగాణ 'బతుకమ్మ'లో ప్రచురితం అవుతాయి.

పది కథలను సాధారణ ప్రచురణ కోసం స్వీకరిస్తాం. ఈ కథలకు వెయ్యి రూపాయలతోపాటు, జ్ఞాపికలు అందజేస్తాం.

బహుమతి పొందిన కథలను పుస్తక రూపంలో అచ్చు వేసే అధికారం పోటీ నిర్వాహకులకు ఉంటుంది.



**ప్రథమ బహుమతి (ఒక్కరికి) రూ. 50,000**

| | | |
|---|---|---|
| 2 ద్వితీయ బహుమతులు (ఒక్కొక్కరికి) రూ. 25,000 | 3 తృతీయ బహుమతులు (ఒక్కొక్కరికి) రూ. 10,000 | 6 కన్సొలేషన్ బహుమతులు (ఒక్కొక్కరికి) రూ. 5,000 |

## నియమ నిబంధనలు

ఇంతకు ముందు ఎక్కడా (ప్రింట్ పత్రికలలో కానీ, వెబ్ పత్రికలలో కానీ, వ్యక్తిగత బ్లాగులలో కానీ, సోషల్ మీడియాలో కానీ) ప్రచురితం కాని కథలను మాత్రమే పోటీకి పంపాలి.

ఇప్పటికే ఎక్కడైనా పరిశీలనలో ఉన్న రచనలు పోటీకి అనర్హం.

పై అంశాలను ధృవీకరిస్తూ హామీపత్రం తప్పనిసరిగా జతపరచాలి.

ప్రచురణకు అంగీకరించని రాతప్రతులను తిరిగి పంపడం సాధ్యం కాదు.

ఒకరు ఒక కథను మాత్రమే పంపాలి.

రచనకు ఏ కలం పేరు వాడినా రచయిత / రచయిత్రి అసలు పేరు తప్పనిసరిగా హామీ పత్రంలో రాయాలి.

కథ అనువాదం, అనుకరణ, అనుసరణ కాదని హామీపత్రంలో స్పష్టం చేయాలి.

పోటీలో బహుమతి పొందిన ఏ కథనైనా, ఫలితాలు వెలువడిన తరువాత వెనక్కి తీసుకునే అవకాశం రచయితలకు లేదని గమనించగలరు.

బహుమతుల విషయంలో న్యాయ నిర్ణేతలదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు. రచయితలకు ప్రాంతీయ భేదం లేదు. ఏ రాష్ట్రమైనా, ఏ దేశంలో ఉన్న తెలుగు వారైనా కథలు పంపవచ్చు.

## పంపాల్సిన విధానం

- రాత ప్రతి అయితే కథ 12 పేజీలు మించకుండా ఉండాలి. పదాల్లో అయితే 1500 పదాలకు మించకూడదు. **ఈ పరిధిని దాటితే, పరిశీలనకు స్వీకరించబడవు.**
- ఈ–మెయిల్ ద్వారా పంపేవారు యూనికోడ్‌లో వర్డ్‌ఫైల్ పంపవచ్చు. దాన్ని పీడీఎఫ్‌లోకి కూడా మార్చి ఎటాచ్ చేయాలి.
- పేజ్‌మేకర్‌లో డీటీపీ చేయించి కథను పంపేవారు యూనికోడ్ ఫైల్‌ను, పీడీఎఫ్‌ను కూడా జతచేసి ఆ రెండిటినీ ఈ–మెయిల్‌లో ఎటాచ్ చేసి పంపాలి.
- కథలను ఆన్‌లైన్‌లో పంపేవారు దిగువ తెలిపిన ఐడీకి మాత్రమే మెయిల్ చేయాలి.
- కథల ప్రతులపై రచయిత/రచయిత్రి పేరు ఉండరాదు. విడిగా హామీపత్రంపై మాత్రమే పేరు, ఫోన్ నంబరు, ఈ–మెయిల్ ఐడీ రాయాలి.

**ముల్కనూరు లేదా హైదరాబాద్‌లో బహుమతుల ప్రదాన కార్యక్రమం ఉంటుంది.**

**కథల పోటీ ఫలితాలు 'నమస్తే తెలంగాణ' బతుకమ్మలో ప్రచురితం అవుతాయి.**

**కథలు మాకు అందాల్సిన చివరి తేదీ ఫిబ్రవరి 29, 2024**

**కథలు పంపాల్సిన చిరునామా**


**బతుకమ్మ కథలపోటీ, నమస్తే తెలంగాణ**
# 8-2-603/1/7, 8, 9, రోడ్ నంబర్ 10,
బంజారాహిల్స్, హైదరాబాద్ – 500 034.
ఈ-మెయిల్ ఐడీ
ntmulkanoorkatha2024@gmail.com